## నర్సంపేటలో గోల్ మాల్ గోల్డ్ లోన్స్


3లో

**PCW తెలుగు దినపత్రిక**

PCW News Broadcasting PVT Ltd

## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలి


3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 109 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 17 ఏప్రిల్ 2025


## బయటి రాష్ట్రంలో బొగ్గు తవ్వకాలు అభినందనీయం...

- సింగరేణి సంస్థను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,16 (పీసీడబ్ల్యూ న్యూస్):** సింగరేణి సంస్థ చరిత్రలో మొదటిసారి బయటి రాష్ట్రంలో బొగ్గు తవ్వకాలు ప్రారంభించడం అభినందనీయమని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.



దాదాపు 130 ఏళ్లుగా తవ్వకాలు సాగిస్తూ రాష్ట్రానికి వెలుగులు పంచుతున్న తెలంగాణ సింగరేణి రాష్ట్రం బయట ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాకులో తవ్వకాలు ప్రారంభించి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేసిందని పేర్కొన్నారు. ఒడిశాలోని అంగుల్ జిల్లాలో సింగరేణి సంస్థ తనకు కేటాయించిన బొగ్గు గనులకు అన్ని అనుమతులు సాధించి అందులో తవ్వకాలు ప్రారంభించడం శుభ పరిణామంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇది తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే సందర్భమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సింగరేణి సంస్థకు అభినందనలు తెలియజేశారు.

# వక్ఫ్ రాజ్యాంగ బద్ధతపై సుప్రీం విచారణ

- స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరణ
- విచారణ నేటికి వాయిదా వేసిన ధర్మాసనం



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** వక్ఫ్ సవరణ చట్టం-2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. వక్ఫ్ చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం నిరాకరించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం వాటిని విచారించింది. వక్ఫ్ చట్టరూపాన్ని ఆర్టికల్ 26 నిరోధిం చదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రిక మైందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకికమైన స్వభాన్ని కలిగిఉందని చెప్పింది. అలాగే కేంద్రానికి పలు ప్రశ్నలు సంధించింది. ఈ మేరకు నోటీసులు జారీచేసింది. వందల ఏళ్లనాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడినుంచి వస్తాయని ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై ఆందోళనల్లో హింస చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబల్ అత్యున్నత న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. ఈ చట్టం జాతీయస్థాయి పరిణామాలను కలిగి ఉందని, ఈ పిటిషన్లను హైకోర్టుకు రిఫర్ చేయొద్దని మరో సీనియర్

వివరాలు 2లో

# వర్సిటీ భూములపై సర్కార్‌కు చెంపదెబ్బ

- కంచగచ్చబౌలి భూములపై సుప్రీం సీరియస్
- సుప్రీం మార్గదర్శకాలు విస్మరించి చెట్ల నరికివేతపై ఆగ్రహం
- ఆ భూముల్లోనే తాత్కాలిక జైలు నిర్మించి అధికారులను వేస్తాం
- నాలుగు వారాల్లో పునరుద్దరణ నివేదిక సమర్పించాలని ఆదేశం
- స్టేటస్‌కో కొనసాగుతుందని వెల్లడి...విచారణ మే 15కు వాయిదా



**న్యూఢిల్లీ,16 (పీసీడబ్ల్యూ న్యూస్):** కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయ స్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలని అన్నారు.

వివరాలు 2లో

# దేశాన్ని లూటీ చేసిన నెహ్రూ కుటుంబం

- దేశాన్ని అవినీతమయంగా చేశారు
- కాంగ్రెస్ హయాంలోనే నేషనల్ హెరాల్డ్ కేసు
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** నెహ్రూ కుటుంబం దేశాన్ని లూటీ చేసిందని.. అంతే కానీ.. దేశానికి ఆ కుటుంబం ఏం చేయలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఆ క్రమంలో దేశాన్ని అవినీతిమయంగా మార్చిన విషయం మనం చూస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నేషనల్ హెరాల్డ్ కేసు వచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోపాటు- ఆ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై మంత్రి జి.కిషన్ రెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి

వివరాలు 2లో

# సుప్రీం తదుపరి సిజెగా జస్టిజ్ బిఆర్ గవాయ్

● సిఫారసు చేసిన కొలీజియం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** భారత సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి గా జస్టిస్ బీఆర్ గవాయ్ నియమితు లయ్యారు. కొలీజియం సిఫారసుల మేరకు ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా తదుపరి ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ గవాయ్ పేరును ప్రతిపాదించారు. వచ్చే నెల 13న జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ కాలం ముగియనుండటంతో ఆయన స్థానంలో కొత్త ప్రధాన న్యాయమూర్తిని ప్రకటించారు. జస్టిస్ గవాయ్ మే 14న సీజేఐగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. కాగా డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణస్వీకారం చేశారు. గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన 1960 నవంబర్ 24న అమ్రావతిలో జన్మించారు. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు.

# నేటి నుంచి భూభారతి అవగాహన సదస్సులు

- నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా అమలు
- ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రారంభించనున్న పొంగులేటి



**హైదరాబాద్,ఏప్రిల్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** ధరణి స్థానంలో తీసుకుని వచ్చిన తెలంగాణ భూ భారతి కార్యక్రమం గురువారం నుంచి నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు కానుంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా ప్రవేశపెడుతున్న భూభారతి పైలట్ ప్రాజెక్టు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో ప్రారంభించనున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డిలోని లింగంపేట, నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపురంలో భూ భారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు.. ఉమ్మడి

వివరాలు 2లో



# సుప్రీం తీర్పును స్వాగతించిన బిఆర్ఎస్

- ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలన్న కెటిఆర్

**హైదరాబాద్,16 (పీసీడబ్ల్యూ న్యూస్):** కంచె గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలను భారత రాష్ట్ర సమితి స్వాగతం తెలిపింది.ఇది ప్రభుత్వానికి గుణపాఠం కావాలని అన్నారు. కంచ గచ్చిబౌలిలో ధ్వంసం చేసిన అడవులను పునరుద్ధరించాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్‌కు వన్యప్రాణులను

వివరాలు 2లో

# వరుసగా రెండోరోజూ ఈడి విచారణకు వాద్రా

- భర్త వెంట వచ్చిన ప్రియాంక గాంధీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** హరియాణా భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాం డరింగ్ కేసు విచారణలో భాగంగా రాబర్ట్ వాద్రా వరుసగా రెండోరోజు ఇడి ముందు హాజరయ్యారు. ఇది కక్షపూరిత కేసని అన్నారు. ఎప్పుడో పాత కేసులో మళ్లీ ఇప్పుడు విచా రణ ఏమిటని ప్రశ్నించారు. రాబర్ట్ వాద్రా బుధవారం మరోసారి ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఈసందర్భంగా ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు. కేసుకు సంబంధించి వాద్రాకు ఈడీ మంగళవారం నోటీసులు జారీ చేసి తమముందు హాజరు కావాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. నోటీ సులు అందిన అనంతరం ఆయన నడుచుకుంటూ కార్యాలయానికి వెళ్లారు. దాదాపు ఐదు గంటల పాటు- ఆయన వాంగ్మూలాన్ని రికార్డు చేయగా.. బుధవారం కూడా హాజరుకావాలని ఆదేశించారు. ఈక్రమంలోనే ఆయన తాజాగా ఈడీ కార్యాలయానికి వచ్చారు. ఆయన వెంట ప్రియాంక కూడా ఉన్నారు. ఈసందర్భంగా వాద్రా లోపలికి వెళ్తుండగా ప్రియాంక ఆలింగనం చేసుకున్నారు. దీనికి సంబంధిం చిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో

వివరాలు 2లో

# గాంధీ కుటుంబంపై బీజేపీ కక్షసాధింపు ధోరణి నశించాలి

- దేశంకోసం ప్రాణాలర్పించిన గాంధీ కుటుంబాన్ని బద్నామ్ చేస్తున్న బీజేపీ
- దేశం మొత్తం గాంధీ కుటుంబానికి సానుభూతి తెలుపుతుంది
- దేశంలో అనేక మంది నిరవ్ మోదీలు దేశాన్ని దోచుకుంటే చర్యలు శూన్యం
- మండిపడ్డ తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్,16 (పీసీడబ్ల్యూ న్యూస్):** గాంధీ కుటుంబంపై బీజేపీ కక్షసాధింపు ధోరణి నశించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడి చార్జిషీట్ లకు నిరసనగా బీజేపీకి వ్యతిరేకంగా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో హుస్నా బాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్య నేతలు,అనుబంధ సంఘాల నేతలు, యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్. యూ.ఐ మహిళా కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీల ఈడి వేధింపులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారంటూ బీజేపీకి వ్యతిరేకంగా మోడీ, బీజేపీ కుట్రపూరిత వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేశారు.

వివరాలు 2లో

# సుప్రీం తీర్పును స్వాగతించిన బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

కాపాడాలంటూ ఆదేశాలు ఇవ్వడం గొప్ప విజయమని పేర్కొన్నారు.. వన్యప్రాణుల పట్ల, పర్యావరణ పరిరక్షణకు పాటుపడే ప్రతి ఒక్కరికి దక్కిన విజయం అంటూ పేర్కొన్నారు. గొంతులేని మూగజీవాల కోసం, చెట్ల కోసం, పర్యావరణం కోసం అండగా నిలబడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికారిక కమిటీ ఇచ్చిన సిఫార్సులను కూడా భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తున్నదని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిని ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యవహారంలో ఆర్థిక అవకతవకలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసిన కేంద్ర సాధికారిక కమిటీ- మా పార్టీ వాదనను బలపరుస్తున్నదని తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టు- విషయంలో పదివేల కోట్ల రూపాయల అవినీతికి రేవంత్ రెడ్డి పాల్పడ్డారని చేసిన ఆరోపణలను పునరుద్ఘాటించారు. అడవుల పట్ల, వన్యప్రాణుల పట్ల రేవంత్ రెడ్డి నెంబర్ వన్ విలన్‌గా మారాడని విమర్శించారు. పర్యావరణ విధ్వంసానికి... పర్యావరణ హత్యకు పాల్పడి తప్పించుకోలేరనే కనీస సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇకనైనా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు సీఎం రేవంత్ రెడ్డి తనను తాను మోసం చేసుకున్న విషయాన్ని అర్థం చేసుకుని పర్యావరణ విధ్వంసం ఆపాలని కోరారు.

# నీటి కరువుకు కాంగ్రెస్‌దే బాధ్యత

**- మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,ఏప్రిల్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):**వేసవి నేపథ్యంలో రాష్ట్రంలోని పలుచోట్ల భూగర్భజలాలు తగ్గడం, నీటి ఎద్దడి పెరగడంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు సాగు నీళ్ల కోసం రైతుల గోస పడితే.. ఇప్పుడు తాగు నీళ్ల కోసం ప్రజల ఘోష పడాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో పొలాలు తడారిపోతున్నాయని.. ప్రజల బతుకులు ఎడారి అయిపోతున్నాయని ఆవేదన చెందారు.కాంగ్రెస్ నాయకులు ముందుచూపు లేమి, నిర్లక్ష్యంతో ప్రాజెక్టులో నీళ్లు ఒడిసిపట్టలేదని.. చెరువులు నింపలేదని, భూగర్భ జలాలు పెంచలేదని హరీశ్‌రావు తెలిపారు. ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా నీళ్ళు సరఫరా చేయడం లేదని అన్నారు. కేసీఆర్ ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు- చేసి తాగు నీళ్లిస్తే, రేవంత్ రెడ్డి కనీసం ఆ పథకాన్ని కొనసాగించలేక పోతున్నాడని విమర్శించారు. ఉమ్మడి పాలన నాటి బిందెలు, డ్రమ్ములు మళ్లీ రోడ్లపై కనిపిస్తున్నాయని తెలిపారు. తెలంగాణ ఆత్మగల్ల పాలకుడికి, తెలంగాణ ప్రయోజనాలు పట్టని పాపాత్ముడికి ఉన్న తేడా ఇది అని వివరించారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కృత్రిమ కరువు అని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనావైఫల్యం తెచ్చిన ప్రజల క'న్నీటి' కరువు అని అన్నారు. ఇకనైనా, ముఖ్యమంత్రి, మంత్రులు అబద్దాల ప్రవాహాన్ని పారించడం మానేసి, ప్రజల ఇళ్లకు తాగు నీటిని పారించాలని ఎక్స్ వేదికగా సూచించారు.

# జపాన్ చేరుకున్న సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** వారం రోజుల పర్యటన నిమిత్తం తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి బృందం జపాన్ చేరుకుంది. అక్కడి భారత రాయబారి శింబు జార్జ్.. సీఎం, అధికారులకు ఆతిథ్య విందు ఇచ్చారు. టోక్యోలోని వందేళ్ల నాటి ఇండియా హౌజ్‌లో ఇచ్చిన విందులో సీఎం రేవంత్ బృందంతో పాటు- పలువురు తమిళనాడుకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. వివిధ అంశాలపై రాయబారి, తమిళ ఎంపీలతో సీఎం రేవంత్ చర్చించారు. సీఎం రేవంత్‌రెడ్డి.. గురువారం టోక్యోలోని సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేషన్ ఏజెన్సీ.. జెట్రో, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్, వివిధ సంస్థలతో సమావేశం కానున్నారు. సాయంత్రం తొషిబా ఫ్యాక్టరీని రాష్ట్ర బృందం సందర్శించనుంది. ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి గురువారం జపాన్ చేరుకోనున్నారు.

# సిఎం విజయన్, కుమార్తె వీణలకు నోటీసులు

**తిరువనంతపురం,ఏప్రిల్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఎక్సోలాజిక్ మంత్లీ పేమెంట్ కేసుకు సంబంధించి కేరళ సీఎం విజయన్, అతని కుమార్తె వీణా విజయన్ కు కేరళ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్ట్ అజయన్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం ఆధారంగా నోటీసులిచ్చింది. ఈ పిటిషన్ ను ఇంకా కోర్టు ఫైల్ లోకి స్వీకరించనప్పటికీ అంతకుముందే కేసులో ప్రమేయం ఉన్న అన్ని పార్టీలకు నోటీసులు పంపాలని హైకోర్టు ఆదేశించింది. ఇతర ప్రతివాదులుగా అధికారులను చేర్చింది. ఆదాయపు పన్ను శాఖ నివేదిక ఆధారంగా ఈ విషయంపై సీబీఐ దర్యాప్తు జరపాలని అజయన్ పిటిషన్‌లో డిమాండ్ చేశారు. ఈ కేసులో విజిలెన్స్ దర్యాప్తు కోరుతూ గతంలో దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ఇప్పటికే కొట్టివేసింది. ఆదాయపు పన్ను పరిష్కార బోర్డు నివేదికలో పేర్కొన్న పేర్లను సమర్పించాలని కూడా కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ కేసు వేసవి సెలవుల తర్వాత మే 27న మళ్లీ హైకోర్టు విచారించనుంది.

# వక్ఫ్ రాజ్యాంగ బద్ధతపై సుప్రీం విచారణ

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. వక్ఫ్ బై యూజర్ అనేది ఎప్పటినుంచో అమల్లో ఉన్న పద్ధతి అని మరో న్యాయవాది హుజేఫా అహ్మదీ వెల్లడించారు. మరోపక్క. ప్రభుత్వం ఏర్పాటు- చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్రం కోర్టుకు వెల్లడించింది. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది. ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఇటీవల మోదీ సర్కారు ఆమోదించిన వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల పై సుప్రీం కోర్టు విచారణ ప్రారంభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ విచారణ చేపట్టింది. వక్ఫ్ బిల్లు చట్టభద్ధతను సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో 10 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లు దాఖలు చేసిన వారిలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్, టీఎంసి ఎంపీ మహువా మొయిత్ర, ఎస్పీ ఎంపీ జియా ఉర్ రెహమాన్, అర్జేడి ఎంపీ మనోజ్ కుమార్ ఝ, ఆప్ ఎమ్మెల్యే అమనాతుల్లా ఖాన్, మణిపూర్ ఎమ్మెల్యే షేక్ నూరుల్ హాసన్, వైసీపీ, డిఎంకె, టీవికె అధినేత విజయ్, సిపిఐ సహా కొన్ని ముస్లిం సంఘాలు ఉన్నాయి. ఇక, పిటీషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. మరోవైపు వక్ఫ్ బోర్డు సవరణ చట్టంను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల విచారణకు ముందు తమ వాదనలు కూడా వినాలని పలు రాష్ట్రాలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్లు దాఖలు చేసిన రాష్ట్రాల్లో అస్సాం, రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, ఉత్తరాఖండ్, హర్యానా, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయి. వీరంతా ఈ చట్టాన్ని సమర్థిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇక, కపిల్ సిబాల్ వాదనల ప్రకారం పార్లమెంటు చట్టం ద్వారా మత విశ్వాసంలో కీలకమైన అంతర్భాగ అంశాలలో తలదూర్చారని కపిల్ సిబాల్ అత్యున్నత న్యాయంస్థానం ముందుకు తీసుకెళ్లారు. ఆర్టికల్ 25, 26లకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ చట్టం ఉందని కపిల్ సిబాల్ అన్నారు.

# వర్సిటీ భూములపై సర్కార్‌కు చెంపదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కో కొనసాగుతుందని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరఫున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు-, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి హెచ్చరించారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు- కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణలో వాల్టా చట్టం అమలులో ఉందని, దాని ప్రకారం స్వయం అనుమతులుగా ప్రభుత్వం వ్యవహరించిందని అమికస్ క్యూరీ సుప్రీంకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడటానికి మేము ఇక్కడ ఉన్నాం. అధికారుల అనుమతి లేకుండా ఎన్ని చెట్లను నరికివేశారో అనే ఆందోళన మాత్రమే ఉంది. చెట్లను ఎలా పునరుద్ధరిస్తారో చెప్పాలి. మేము బుల్డోజర్ ఉనికి, 100 ఎకరాల అడవిని తొలగించడం గురించి మాత్రమే ఆందోళన చెందుతున్నాం. మీరు నిర్మించాలనుకుంటే, మీరుఅనుమతులు తీసుకొని ఉండాలి అని జస్టిస్ అన్నారు. 2004 నుంచి ఈ భూముల వ్యవహారం, కోర్టుల్లో ఉన్న పరిస్థితి, తర్వాత చుట్టుపక్కల జరిగిన అభివృద్ధి, ఐటి పార్కు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించిన వివారలను కోర్టుకు చెప్పారు. అయితే వంద ఎకరాల్లో జరిగిన నష్టాన్ని ఎలా పూడ్చాలన్న విషయం పైనే మేము దృష్టి సారించాలని అంటున్నామని జస్టిస్ గవాయ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం.ఆ భూముల్లో ఉన్న జంతుజాలాన్ని ఎలా సంరక్షిస్తారో చెప్పాలన్నారు. ఆర్టికల్ 142 కింద పర్యావరణ పరిరక్షణ కోసం ఏమైనా చేస్తాం. పునరుద్ధరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తే, మీ అధికారులను తాత్కాలికంగా జైలుకు పంపిస్తాం అని కఠినంగానే అన్నారు. 100 ఎకరాల్లో జరిగిన నష్టం కారణంగా ప్రభావితమైన వన్యప్రాణులను రక్షించేందుకు అవసరమైన తక్షణ చర్యలను పరిశీలించి, అమలులోకి తీసుకురావాలని తెలంగాణ వన్యప్రాణి సంరక్షణాధికారిని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. పునరుద్ధరణ ఎలా చేస్తారు, ఎంత కాలంలో చేస్తారు, జంతు జలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం ఆదేశించింది. నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది ధర్మాసనం. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో స్టేటస్ కో కొనసాగించాలని ఆదేశాల్లో పేర్కొంది. తదుపరి విచారణను మే 15కు సుప్రీం కోర్టు వాయిదా వేసింది.

# నేటి నుంచి భూభారతి అవగాహన సదస్సులు

(మొదటి పేజీ తరువాయి)

మహబూబ్‌నగర్ జిల్లాలోని మద్దూర్ మండలం ఖాజీపురంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. అలాగే.. వికారాబాద్ జిల్లా పుడూరు గ్రామంలో జరిగే భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న భూ భారతి చట్టం అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, రెవెన్యూ అధికారులు పాల్గొననున్నారు. ఏప్రిల్ 17 నుంచి జూన్ 2 వరకు భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించనుంది ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఒక ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం ఇది. దీని ప్రయోజనం రాష్ట్రంలో భూ నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించడం , రైతులకు, పర్యావరణానికి అనుకూలంగా భూముల వినియోగాన్ని ప్రోత్సహించడం. ఈ కార్యక్రమం, తెలంగాణలో భూముల రిజిస్ట్రేషన్, భూమి చట్టాలు, ఆస్తి హక్కుల పునరుద్ధరణ వంటి ముఖ్యమైన అంశాలను కవర్ చేస్తుంది. భూ భారతి కార్యక్రమం ద్వారా, ప్రభుత్వమే భూముల ఖాతాలు, రికార్డులను సరికొత్తగా సృష్టించి వాటి మాలికల హక్కులను సులభంగా ప్రజలకు అందించేందుకు సహాయపడుతుంది. అంతేకాకుండా, ఇది రైతులకు భూములపై అనువైన పర్యవేక్షణను, కరెంట్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ అంశాలు వంటి వాటిపై అవగాహన కూడా పెంచుతుంది.

# గాంధీ కుటుంబంపై బీజేపీ కక్షసాధింపు ధోరణి నశించాలి

(మొదటి పేజీ తరువాయి)




అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వయంగా కింద కూర్చొని నిరసనలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ గుజరాత్ లో జరిగిన ఎఐసిసి ప్లీనరీ సమావేశం తరువాత బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతుంటే కాంగ్రెస్ అగ్రనేతలను ఈడి కేసుల పేరుతో వేధింపులు చేస్తూ ఇబ్బందులు పెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పోరాడుతూ పెరుగుదల చూసి ఓర్వలేక అది నాయకత్వాన్ని ఈడి కేసుల పేరుతో చార్జిషీట్ ల పేరుతో ఇబ్బందులు పేడుతుందన్నారు. నేషనల్ హెరాల్డ్ పత్రిక దేశ స్వతంత్ర్యం కోసం పని చేసిందన్నారు. దేశంలో గాంధీ కుటుంబమే ఆస్తులను సంపాదించాలని అనుకుంటే వందల మంది ముఖ్యమంత్రులను కేంద్ర మంత్రులను చేసింది వాళ్ళు అవినీతికి పాల్పడకపోయేదా అని ప్రశ్నించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ కుటుంబాన్ని బధనామ్ చేస్తున్నారని మండి పడ్డారు. 85 సంవత్సరాలు ఉన్న సోనియా గాంధీనీ కూడా విచారణ పేరుతో ఇబ్బంది పేడుతు రాక్షస్వతంతో వ్యవహరిస్తున్నారన్నారు. తనేషాహి నై చెలెగి నరేంద్ర మోదీ తనేషాహి అని దేశం మొత్తం గాంధీ కుటుంబానికి సానుభూతి తెలుపుతుందన్నారు.దేశం కోసం ప్రాణాలు అర్పించి రాజ్యాంగాన్ని రక్షించాలని నరేంద్ర మోడీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని పార్లమెంట్ లో మాట్లాడుతుంటే అహ్మదాబాద్ సభతో బిజెపి ఎక్కడ దెబ్బతింటుందో కాంగ్రెస్ ఎక్కడ పెరుగుతుందో అని అధైర్యపరాచడానికి వేధింపులకు గురి చేస్తున్నారు. హుస్నాబాద్ వేదికగా బిజెపిని డిమాండ్ చేస్తున్నా, గాంధీ కుటుంబం అవినీతికి పాల్పడితే జైల్లో పెట్టండి కానీ కాంగ్రెస్ బలపడుతుందన్నప్పుడు ఇలా ఈడి కేసులతో ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. దేశంలో అనేక మంది నిరవ్ మోదీలు దేశాన్ని దోచుకుంటే చర్యలు లేవన్నారు. దేశం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలు ఎల్ఐసీ, ఎయిర్పోర్ట్, పోర్టులు, రైల్వేలు అన్ని ఆర్థిక సంస్థలు అదానీ, అంబానీలకు అప్పగిస్తున్నారన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన నెహ్రూ కుటుంబం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వారసులను సోనియా గాంధీ రాహుల్ గాంధీలను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దేశంలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, ప్రతి పౌరుడు దేశ అభివృద్ధి కోరుకునే అందరూ ఈ వేధింపులు ఖండిస్తున్నారన్నారు. సోనియా గాంధీ రాహుల్ గాంధీ అధైర్య పడవద్దని వారిని మీ వెంట మేమున్నామని దేశమంతా ముక్తకంఠంతో మద్దతిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ధర్నా చేపట్టిందన్నారు. ఈడి లాంటి సంస్థలను బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలను వేధింపులకు కక్ష సాధింపులకే వాడుతుందన్నారు. రాహుల్ గాంధీ సోనియా గాంధీ లను హుస్నాబాద్ కాంగ్రెస్ అండగా ఉందన్నారు. గాంధీ కుటుంబంపై బీజేపీ నరేంద్ర మోదీ కక్ష సాధింపులను ఖండిస్తున్నాం అన్నారు.

# దేశాన్ని లూటీ చేసిన నెహ్రూ కుటుంబం

(మొదటి పేజీ తరువాయి)

కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలో బొగ్గు, హెలికాప్టర్, బోఫోర్స్ కుంభకోణాలు లాంటివి ఎన్నో జరిగాయన్నారు. ఆ క్రమంలో జరిగిన మరో పెద్ద కుంభకోణమే నేషనల్ హెరాల్డ్ అని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు నేషనల్ హెరాల్డ్ స్థాపిస్తే.. దానిని దొడ్డి దారిన సోనియా, రాహుల్ గాంధీలకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీకి తరలించారని విమర్శించారు. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడం సిగ్గు మాలిన చర్య అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. 2012లో నేషనల్ హెరాల్డ్ ఆస్తులపై దర్యాప్తు జరపాలంటూ సుబ్రమణ్య స్వామి పిటిషన్ వేశారన్నారు. అందులోభాగంగా సోనియాగాంధీ, రాహుల్ గాంధీలపై ఆయన కేసు వేశారని తెలిపారు . అయినా.. కాంగ్రెస్ పార్టీ ఎందుకు ధర్నాలు చేస్తుందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. వీరికి భయపడి కేసులు వెనక్కి తీసుకోవాలా? అని పార్టీని సూటిగా ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై దేశంలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం దర్యాప్తు జరపాలని చెప్పిందని గుర్తు చేశారు. చేసిన తప్పులకు చెంపలు వేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలకు ఆయన సూచించారు. ప్రజలను తప్పుదారి పట్టించడంతోపాటు ఈడి కార్యాలయాల ముందు ధర్నా చేయడం మానుకోవాలని వారికి హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కుంభకోణాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ధర్నా చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని, సుప్రీంకోర్టు, హైకోర్టును తప్పుపట్టడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కేసులు ఎందుకు వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆయన డిమాండ్ చేశారు. చట్టానికి వీరేమైనా చుట్టాలా అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. ఎందుకు ధర్నా చేస్తున్నారంటూ మండిపడ్డారు. తప్పు జరగలేదని కాంగ్రెస్ పార్టీ భూకయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కేసు కొట్టేయాలంటూ సుప్రీంకోర్టు,హైకోర్టు ఎందుకు వెళ్ళారని ఆయన ప్రశ్నించారు. ఇలా వెళ్లడం రాజ్యాంగబద్ధమైన సంస్థలను అవహేళన చేయడమేనని పేర్కొన్నారు. సోనియా, రాహుల్ గాంధీలు దేశం కోసం చేసిన పనులు కావన్నారు. వీరు బహిరంగ అవినీతికి పాల్పడ్డారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ పెట్టింది. ఈ కేసును ఏప్రిల్ 25వ తేదీన విచారణ జరపనున్నట్లు- ప్రత్యేక కోర్టు స్పష్టం చేసింది. అయితే ఇదే కేసులో ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటలకే సోనియా, రాహుల్ గాంధీ పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చడం గమనార్హం.

# వరుసగా రెండోరోజూ ఈడి విచారణకు వాద్రా

(మొదటి పేజీ తరువాయి)



చక్కర్లు కొడు తున్నాయి. ప్రస్తుతం వాద్రాను అధికారులు విచారి స్తున్నారు. ప్రియాంక కార్యాలయంలోని వెయిటింగ్ రూమ్‌లో ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా.. విచారణకు హాజరయ్యే సమయంలో వాద్రా ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఇది చాలా దురదృ ష్టకరం. ప్రభుత్వ తప్పిదాలను బయటకు చెప్పేవారిపై ఈడీతో సహా ఇతర ఏజెన్సీలు దాడులు చేస్తున్నాయి. దీన్ని దేశంలోని ప్రతిఒక్కరూ గమనిస్తున్నారు. ఈ ఏజెన్సీలపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చేం దుకే ఇలా చేస్తున్నారు. నాపై చేస్తున్న తప్పుడు ఆరోపణలకు వ్యతిరేకంగా నేను పోరాటం చేస్తున్నా. అందుకే ఇది జరిగింది. ప్రజలు నాతో ఉన్నారు. వారు నన్ను రాజకీయాల్లో చూడాలను కుంటున్నారని వాద్రా పేర్కొన్నారు. ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో గుర్గావ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లు-. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్ల భారీ లాభంతో విక్రయించడంతో మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. ఈనేపథ్యంలో ఈడీ విచారణ జరుపుతోంది.

# నర్సంపేటలో గోల్ మాల్ గోల్డ్ లోన్స

- గోల్డ్ పెట్టుకుంటే... ఋణం ఇస్తారు
- మళ్ళీ తీసుకుందాం అంటే గోల్డ్ ఇవ్వరు..
- ప్రజలను ఇంబ్బందులు పెడుతున్న కొన్ని గోల్డ్ లోన్స్ కార్యాలయాలు
- నర్సంపేట నియోజకవర్గం ప్రజల ఆవేదన





**నర్సంపేట,ఏప్రిల్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలో గోల్ మాల్ గోల్డ్ లోన్స్ ఆపద వచ్చిదని ప్రజలు గోల్డ్ పెట్టి అవసరానికి ఋణం తిసుకుంటే వెళ్ళగానే మేడం, అని సార్ అని తీసుకుంటారు. కాని మళ్ళీ ఋణం కట్టి గోల్డ్ తీసుకుందాం అనుకుంటే ఇవ్వరు మీరు వేరేదగ్గర పెడుతున్నారా లేకపోతె మిరే తీసుకుంటున్నారా అని సవా లక్ష ప్రశ్నలు వేస్తూ ఇంబ్బందులకు గురి చేస్తున్నారు.ఇదేమి న్యాయం అని ప్రజలు సంబందించిన పలు గోల్డ్ లోన్స్ కార్యాలయంల గురించి అనుకుంటు న్నట్లు సమాచారం రచి రంపన పెట్టి ,వారి అవసరం తిరిపోయాక, గోల్డ్ లోన్ వారి కార్యాలయంలో సమయానికి ఇవ్వకుండా గొడవలు పెట్టుకోవడం జరుగుతుంది అని అంటున్నారు, అలాగే కష్టమర్ని సమయం వృధా చేయడం వారిని ఇంబ్బంది పెట్టడం గోల్డ్ లోన్స్ కార్యాలయం చుట్టూ తిప్పించుకోవడం ఇదేమి కష్టంరా బాబు అని ప్రజలు తల పట్టుకుంటున్నారు. అలాగే గోల్డ్ లోన్ ఆఫీస్ కార్యాలయం లో నెట్ లేదు, సర్వర్ లేదు, మా మేనేజర్ లేదు అని చాలా కారణాలతో ఇంబ్బందులు పెడుతున్నారని అంటున్నారు ఇప్పటికైనా సంబందించిన పోలీస్ శాఖ వారు లేదా జిల్లాకు సంబదించిన రిజర్వ్ బ్యాంకు వారు, జిల్లా కలెక్టర్ మేడం పట్టించుకొని సంబదించిన గోల్డ్ లోన్స్ కార్యాలయంలను పరిశీలించి వాటిపై చర్య తీసుకోవాలి అని ప్రజలు కోరుకుంటూన్నారు.

## రద్దీ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు





**హనుమకొండ, ఏప్రిల్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ చేసివున్న దిచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడుతున్న నిందితుడుని హసన్‌పర్తి పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడి నుండి సుమారు 10లక్షల విలువ గల 18 ద్విచక్ర వాహనాలతో పాటు ఒక సెల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి కాజీపేట ఏసిపి తిరుమల్ వివరాలను వెల్లడిస్తూ ఈ రోజు ఉదయం హసన్‌పర్తి పోలీసులు హసన్‌పర్తి మండల కేంద్రంలో వాహన తనీఖీలు నిర్వహిస్తున్న సమయంలో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి పోలీసుల నిర్వహిస్తున్న తనీఖీలను గమనించి అక్కడి నుండి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు సదరు వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పాటు అతని వద్ద ద్విచక్ర వాహనానికి సంబంధించి ఎలాంటి అధారాలు లేకపోవడం పోలీసులు నిందితుడుని విచారించగా. జనగామ జిల్లా, చిలుపూర్ మండలం, ఫతేపూర్ గ్రామం, ప్రస్తుతం హనుమకొండ, గోపాల్‌పుర్‌లో నివాసం వుంటున్న గుగులోత్ చందు లాల్ (24), గత కొద్ది రోజులుగా తనకు డ్రైవింగ్ ల్కెసెన్స్ లేనందున స్నేహితుడి లాగిన్ ఐడీతో జోమాటో,స్విగ్గీ,ర్యాపిడో సంస్థల్లో పనిచేస్తున్నాడు. వీటీ ద్వారా వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకు న్నాడు. ఇందుకోసం రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని విక్రయిస్తే వచ్చే డబ్బు జల్సాలు చేయాలకున్నాడు నిందితుడు. ఇందులో నిందితుడు తాను అనుకున్న ప్రకారం హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 7, హసనపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో 3,కెయూసి పరిధిలో ఒక ద్విచక్ర వాహనాన్ని చోరీ చేయడంతో పాటు నిందితుడు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ పరిధిలొ4, భువనగిరిలో 2, హైదరాబాద్‌లో 1చోప్పున మొత్తం 18 ద్విచక్ర వాహనాలను చోరీ చేసాడు. నిందితుడు చోరీ చేసిన వాహనాలను అవకాశం చూసుకోని విక్రయించేందుకు తన భద్రపర్చుకున్నాడు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు నిందితుడి ఇంటి చోరీ అయిన ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లుగా ఏసిపి వెల్లడిరచారు.నిందితుడిని పట్టుకొని చోరీకి గురైన వాహనాలను తిరిగి స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమ్, ఏసిపి తిరుమల్, హసన్‌పర్తి ఇన్స్‌స్పెక్టర్ చేరాలు, ఎస్.ఐలు దేవేందర్,రవి, సిద్దయ్యలు, ఏఏఓ సల్మాన్ పాషా, హెడ్ కానిస్టేబుల్ వివేకనంద, కానిస్టేబుళ్ళు క్రాంతికుమార్,తిరుపతయ్య, భరత్‌కుమార్, దేవేందర్, మహేందర్,రమేష్,పూర్ణచారీ, రాజ్‌కుమార్, సొమన్న, ధనుంజయ,నాగరాజు,నవీన్‌లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అభినందించారు.

## ప్రతిపక్షాలు సంక్షేమ కార్యక్రమాలకు అడ్డుపడితే శిక్ష తప్పదు!



**హనుమకొండ, ఏప్రిల్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చూసి ఓర్వలేక.. ప్రతిపక్షాలు అడ్డుపడుతున్నాయని, అట్టివారికి శిక్ష తప్పదని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-రజాలి ఒక సంయుక్త ప్రకటనలో అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల కాంగ్రెస్ పార్టీ నాయకులను ఉద్దేశించి.., ఎవరైతే కాంగ్రెస్ ప్రభుత్వంలో అతిగా ప్రవర్తిస్తారో వారి పేరు పింక్ బుక్కులో రాస్తానని, అధికారం వచ్చాక వాళ్ళ సంగతి చూస్తామని, నేను కేసీఆర్ అంతా మంచిదాన్ని కాదని, నేను తెలంగాణ లేడీ రౌడీ లాగా అని ఎమ్మెల్సీ కవిత చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. నువ్వు పింక్ బుక్కులో రాసుకుంటావో.., లేక లిక్కర్ బుక్ లో రాసుకుంటావో అది నీ ఇష్టం అని, ఒక మహిళ అని గౌరవంతో మీరు మాట్లాడే మాటలకు మేము కూడా సమాధానం ఇస్తామని, పది సంవత్సరాలు ఏ ఉద్ధరించారని, పది సంవత్సరాలు మీరు చేసిన అభివృద్ధి ఏమి చేశారో ప్రజలకు చెప్పాలని, ఇంకా బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. రాష్ట్రం కోసం అసువులు పాసిన తెలంగాణ అమరవీరుల ఆత్మ శోభిస్తున్నాదని, చనిపోయిన రైతు కుటుంబాలు పాత పరిపాలన గుర్తు చేసుకొని కన్నీరు పెడుతున్నారని, ఇప్పటికైనా నోరు జాగ్రత్త పెట్టుకొని మాట్లాడాలని, తెలంగాణ రాష్ట్రం సాధించింది మీ అయ్య ఒక్కడే కాదు ఇక్కడ 1200 మంది తమ ఆత్మ బలిదానం చేస్తే వచ్చిందని, ఈ తెలంగాణ అందులో కవులు, కళాకారులు, మేధావులు, ఉద్యోగస్తులు నిరుద్యోగులు మహిళలు, మహిళా సంఘాలు ఎంతో మంది రోడ్లపై వచ్చి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి తెలంగాణ బిల్లు పాస్ అయ్యేలా చేశారన్నారు. విద్యార్థులు మేధావులు కారా! తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా! తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని ప్రస్తావించింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. సువర్ణ అక్షరాలతో తల్లి సోనియా గాంధీ పేరు చరిత్రలో రాయాలని నిండు శాసనసభలో ప్రస్తావించింది కేసీఆర్ కాదా ఒకసారి గతాన్ని గుర్తు చేసుకోవాలని కార్పొరేటర్ విజయ శ్రీ-రజాలి పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ, ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి లో పలువురు లబ్ధిదారులకు చెందిన నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టిన లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడారు. ఇండ్ల నిర్మాణం చేపట్టి ఎన్ని రోజులు అవుతుందని, నిర్మాణానికి మెటీరియల్ ఎక్కడినుండి తెచ్చుకుంటున్నారని, ఇప్పటివరకు ఎంత ఖర్చయిందని, ఎంత విస్తీర్ణంలో ఇంటి నిర్మాణం చేపట్టారని గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులను కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ.. ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకునే విధంగా చూడాలన్నారు. బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు రెండు రోజుల్లో లక్ష రూపాయల చొప్పున లబ్ధిదారుల ఖాతాల్లో జమా చేయనున్నట్లు తెలిపారు. ఈ గ్రామానికి ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయని, ఇప్పటివరకు ఎన్ని ప్రారంభమయ్యాయి అని ఎంపీడీవో వీరేశంను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న లబ్ధి దారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. అదే విధంగా ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎంపీడీవోను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును కలిసిన వరంగల్ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ)యూనియన్ నాయకులు



**హనుమకొండ, ఏప్రిల్ 16(పీసీడబ్ల్యూ న్యూస్):** డెబ్బై ఏండ్ల చరిత్ర కలిగిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సహకారంతో తెలంగాణ రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ కమిటి వరంగల్ జిల్లా శాఖ ఎన్నికల్లో నూతనంగా గెలిచిన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు శ్రీరాం రాంచందర్ ఆధ్వర్యంలో జనరల్ సెక్రటరీ మట్టా దర్గా ప్రసాద్ కోఆర్డి నేషన్లో గురువారం రోజు ఓసిటీ లోని క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ ని మర్యాద పూర్వకంగా కలిసారు. నూతన కార్యవర్గ సభ్యులు ఆయనకు బోకే ఇచ్చి అభినందనలను స్వీకరించారు.నూతనంగా ఎన్నికైనా కమిటీకి మాజీ ఎంఎల్‌సీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జిల్లాలో జర్నలిస్టులు ఎదురొంటున్న సమస్యలపై మంత్రి కొండా సురేఖ సహకారం తో పరిష్కించాలని ఆయనకు విజ్ఞప్తి చేసారు .అధ్యక్షులు శ్రీరాం రాంచందర్, జనరల్ సెక్రటరీ మట్టా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. ముఖ్యంగా వరంగల్ తూర్పులో జర్నలిస్టుల సమస్యలు అంతా ఇంతా కాదని, వారి సమస్యల్లో అతి ముఖ్యంగా అంతా సిద్దంగా ఉన్నా డబుల్ బెడ్ రూమ్‌ల పై దృష్టి సారించాలని అధ్యక్షుడు శ్రీరామ్ రామచందర్ విజ్ఞప్తి చేయగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సానుకూలంగా స్పందించారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు త్వరలో సమస్యలకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.అనంతరం నూతనంగా ఎన్నికైనా అధ్యక్షులు శ్రీరాం రాంచందర్,ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ లు జన్ను స్వామి,కూర్ణ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బొమ్మగాని సతీష్ గౌడ్, చింతనూరి రాజు లతో పాటు కార్యవర్గ సభ్యులు ఎండి బాబర్, ఎండి అక్రమ్, ఎండి హుస్సేన్ పాషా, యూనియన్ సభ్యులు కందుల శ్రీధర్, కుక్కమూడి గణేష్, సిద్దోజు నితీష్, దైనంపెల్లి చైతన్య, పారిజాతం సంతోష్ కుమార్, బాలాజీ, రమేష్, పెంచకం నరసయ్య, పాలడుగుల సురేందర్, మహేష్, బొల్లు రమేష్ లకు మాజీ ఎంఎల్‌సీ కొండా మురళీధర్ రావు శుభాకాంక్షలు తెలిపారు.



## అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**పరకాల, ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల లోని లలిత నర్సింగ్ హెూం లో ఫైర్ అధికారి వక్కల భద్రయ్య అధ్వరంలో అగ్నిమాపక వారోత్సవాలు బుధవారంతో మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని లలిత హాస్పిటల్ లో సిబ్బంది, డాక్టర్లు, చికిత్స నిమిత్తం వచ్చిన వారికి అగ్ని ప్రమాద నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. పట్టణ కేంద్రంలోని హాస్పిటల్ యజమాన్యం, సిబ్బంది ప్రమాదం జరిగినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, మెళుకువలు తెలిపారు. అందులో భాగంగా కర పత్రాలు, హాస్టల్ ఆవరణలో వారోత్సవాల పోస్టర్ ను ఏర్పాటు చేశారు. అగ్ని ప్రమాదాలను నివారించేందుకు ఫైర్ సేఫ్టీ హాస్పటల్ లో ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పరదాల అగ్నిమాపక శాఖ కార్యాలయ సిబ్బంది 4F. S.V.N. చారి, డ్రైవర్ గణేష్, అగ్ని మావకులు శ్రీకాంత్, అజయ్ కుమార్,రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ గౌడ్‌కు నివాళులర్పించిన జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్



**హనుమకొండ, ఏప్రిల్ 16(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని నల్లబెల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ముంజల అనిల్ గౌడ్ గీత కార్మికుడు ఇటివల మృతి చెందగా.., ఈ విషయం తెలుసుకొని, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ బుధవారం వారి నివాసానికి వెళ్లి అనిల్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధితుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కె ఆర్ దిలీప్ రాజ్ వెంట గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బిర్రు రాజు, ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, అదే విధంగా నల్లబెల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కి గోపాల్, మరుపట్ల ప్రశాంత్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ బిర్రు యాకయ్య, కుమార్, వెంకన్న, సదానందం, కర్ర హరీష్ రెడ్డి, కత్తి సుధీర్, కట్కూరి రేవంత్, బాస్కెట్ ప్రణయ్, జట్టి యుగేందర్, రాకేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## నియోజకవర్గాల్లోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష

**హనుమకొండ, ఏప్రిల్ 16(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా కలెక్టర్ బుధవారం సాయంత్రం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి వారి నియోజకవర్గాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని గ్రామాల్లో భూ భారతి చట్టం ప్రణాళిక బద్ధంగా ప్రజల్లో గ్రామ సభల ద్వారా అవగాహన కల్పించే షెడ్యూల్ పై, ఇందిరమ్మ ఇళ్ల అర్హుల ఎంపిక, నేషనల్ గ్రీన్ హైవే ఏర్పాటులో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లింపు, ఏర్పోర్ట్ భూ సేకరణ పురోగతి తదితర అంశాలపై కులంకశంగా చర్చించారు.ఈ సమావేశంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శంకర్, జిల్లా రోడ్ల భవనాల అధికారి రమేష్, ఎఫ్ ఆర్ ఓ సందీప్, తహసిల్దార్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.







# డ్రగ్స్, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి: ఎస్ఐ వంశీ కృష్ణ

**గంగాధర, ఏప్రిల్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోగంగాధర మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల (బాయ్స్) పాఠశాల విద్యార్థులకు పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం డ్రగ్స్ మరియు సైబర్ నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వంశీ కృష్ణ మాట్లాడుతూ..డ్రగ్స్, సైబర్ నేరాలపై, విద్యార్థులకు, ప్రజలకు అవగాహన ఉండాలని ఆయన అన్నారు. గంజాయి, డ్రగ్స్, మత్తు మందులు, గుట్కాలు ప్రమాదకరమన్నారు. విద్యార్థులు ఇంటర్‌నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు డ్రైవింగ్ చేయవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర,ఏప్రిల్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం ఈరోజు బూరుగుపల్లి గ్రామంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఐకెపి సెంటర్ ను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# ఆర్టీసి బస్టాండ్‌కు రిఫ్రిజిరేటర్ బహుకరణ

**- డా, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట, ఏప్రిల్ 16(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట ఆర్.టీ.సి బస్టాండ్ లో నూతన త్రాగునీటి రిఫ్రిజిరేటర్ ను వారి తల్లి జ్ఞాపకార్థంగా బహుకరించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి నర్సంపేట పట్టణంలోని ఆర్.టీ.సి బస్టాండ్ లో ప్రయాణికుల సౌకర్యార్థం. గోగుల జయశ్రీ ్ఞపకార్థంగా నూతన త్రాగునీటి రిఫ్రిజిరేటర్ ను బహుకరించి కుటుంబ సభ్యులతో మరియు ఆర్.టీ.సి డి.ఎం కే.ప్రసన్న లక్ష్మి తో కలిసి నూతన త్రాగునీటి రిఫ్రిజిరేటర్ ను ప్రారంభించిన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

**● 90 శాతం మంది రైతులకు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుంది ● సన్న వడ్లకు రూ. 500 బోనస్‌ను ప్రభుత్వం చెల్లిస్తోంది**







**గంగాధర, ఏప్రిల్ 16(పిసిడబ్ల్యు న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లో గుంట భూమి ఎండిపోకుండా సకాలంలో సాగునీరు అందించాము. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గంగాధర మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాము.యేసంగి సీజన్ లో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోకుండా ముందస్తుగానే ప్రణాళిక చేసి సాగు నీటిని విడుదల చేసి గుంట భూమి కూడా ఎండిపోకుండా సాగునీరు అందించాము. తెలంగాణ రాష్ట్రంలోని 90 శాతం మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుంది.ప్రభుత్వం ఆధ్వర్యంలో సన్న వడ్లకు రూ.500 చెల్లిస్తున్నాము. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ యేసంగి సీజన్లో భూమికి బరువైనన్ని వడ్లు వచ్చాయి. ఎన్నడూ లేని విధంగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వెల్లువెత్తింది.ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలి.ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు ఆందోళనకు గురి కావొద్దు, ఒంగోలు కేంద్రాలకు రైతును తీసుకువచ్చిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాము.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి,సత్తు కనుకయ్య ,రోమల రమేష్, దోమకొండ మహేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి,రాజ గోపాల్ రెడ్డి ,కర్ర బాపు రెడ్డి, తోట సంధ్య ,రెండ్ల శ్రీనివాస్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీయువ క్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం...





**కరీంనగర్,ఏప్రిల్16(పీసీడబ్ల్యూ న్యూస్):** సామాజిక కార్యకర్త, బీజేవైఎం రాష్ట్ర నాయకులు యువ క్రాంతి జన్మ దినోత్సవానికి పురస్కరించుకొని శ్రీయువ క్రాంతి ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణం సప్తగిరి కాలనీలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కంటి వైద్యులు రమణ చారి హాజరై ముందుగా శ్రీయువ క్రాంతి ఫౌండేషన్ లోగోను ఆవిష్కరించారు. తదనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. శ్రీయువ క్రాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయం అన్నారు. అన్ని దానాల్లోకెల్లా రక్తదానమే గొప్పదని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి , నిండు ప్రాణాన్ని కాపాడడానికి రక్తదానం ఎంతో దోహదపడుతుంద న్నారు. శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన 44 మంది యువకులను డాక్టర్ రమణాచారి ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తుమ్మల రమేష్ రెడ్డి,ప్రమోద్ రావు,భూపతి రావు,శివాలయం అరుణ్, శ్యామ్,హరీష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఎస్టీ వర్గీకరణకై చలో ఇల్లందు

**● పాల్గొననున్న మంత్రి సీతక్క, ఆదివాసి ముఖ్య నాయకులు**

**బయ్యారం, ఏప్రిల్ 17(పిసిడబ్ల్యూ న్యూస్):** తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఇల్లందులో గురువారం జరిగే ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభకు ఆదివాసీ బిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ పిలుపునిచ్చారు.బుధవారం సభకు సంబందిత వివరాలు గురించి తుడుందెబ్బ మండల అధ్యక్షులు అలెం కృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే 30తెగలకు న్యాయం జరుగాలంటే ఎస్టీ తెగల వర్గీకరణ జరిగితేనే ఆదివాసీలు విద్యా,ఉద్యోగ, రాజకీయ పరంగా అభివృద్ధి సాదిస్తారని తెలిపారు. ఈ బహిరంగ సభకు ఆదివాసి ముఖ్య నాయకులు రాష్ట్ర మంత్రి సీతక్క,కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు తెల్లం వెంకట్రావు, జారే ఆదినారాయణ,పోదెం వీరయ్య,గుమ్మడి నరసయ్య, మందకృష్ణ మాదిగ ఇతర ఆదివాసి ముఖ్య నాయకత్వం పాల్గొంటుందని తెలిపారు.బయ్యారం మండలంలో అన్ని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి ఎస్టీ వర్గీకరణ కోసం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఆదివాసి ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, ఉద్యోగులు, విద్యార్థులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆదివాసిల పోరాట సమితి తుడుం దెబ్బ విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్,జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, మండల ఉపాధ్యక్షులు బొల్లి మన్సూర్,జిల్లా ప్రచార కార్యదర్శి వజ్జా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం...

**● ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయు...**



**కరీంనగర్,ఏప్రిల్16(పీసీడబ్ల్యూ న్యూస్):** పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ అన్నారు. బుధవారం రోజున కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు కోతిరాంపూర్, కట్టరాంపూర్ సెక్టార్ లోని త్రివేణి గోదావరి, ఆదర్శ ధరణి ఐసిడిఎస్, మెప్మా లఆధ్వర్యంలో పోషన్ పక్వాడా ప్రోగ్రాం లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ పోషన్ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆధునిక కాలంలో రసాయనిక ఎరువుల వినియోగంతో పండించిన పంటల వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తు తున్నాయన్నారు . అందువల్ల ఊర్లో ఇంటి వద్ద పండించిన కూరగాయలను తల్లులు, గర్భిణీలకు అందించాలని సూచించారు. ఆహారపు అలవాట్ల గురించి ఇంటింటికి వెల్లి అవగాహన పెంచాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఎత్తులు బరువులు పరీక్షించి అవసరమైన పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు.పిల్లల వయసుకు తగినబరువు,ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు బాలింతలు పిల్లలకు పోషణ విలువలతో కూడిన ఆహారం , బాలామృతం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని,పుట్టిన గంటలోపు మురుపాలు పిల్లలకు తాగించాల న్నారు. నిత్యజీవితంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత గురించివివరించారు. పిల్లల్ని వీలైనంతవరకు ఫోన్లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని, వాటి వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువ ఉందని పేర్కొన్నారు. ఐసిడిఎస్,బిసి సతీష్,మెప్మా సీఈవో అంజలి, బిజెపి ఈస్ట్ జోన్ జనరల్ సెక్రెటరీ మాసం గణేష్,ఆర్ పి రమాదేవి అంగన్వాడి టీచర్లు, మహిళా సమాఖ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# యువశక్తి యూత్ ఆధ్వర్యంలో ఉపన్యాస,వ్యాసరచన పోటీలు..

**● విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం**



**కరీంనగర్,ఏప్రిల్16(పీసీడబ్ల్యూ న్యూస్):** యువశక్తి యూత్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన,ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సామాజిక కార్యకర్త, అడ్వకేట్ నక్క ప్రమోద్ హాజరై ముందుగా అంబేద్కర్ కి పూల మాల వేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సమాజంలో అసమానతలపై పోరాడిన మహనీయుడన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఓటు అనే ఆయుధాన్ని ప్రజలకు అందించి,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పించిన రాజనీతిజ్ఞుడని తెలిపారు. అంబేద్కర్ ఒక కులానికో మతానికో చెందినవాడు కాదని, ప్రతి భారతీయుని గుండెల్లో నిలిచిన గొప్ప మానవతావాది అన్నారు. వ్యాస రచనలు , ఉపన్యాస పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలశాల చైర్మెన్ గోవిందారం కృష్ణ,ప్రిన్సిపాల్ శేఖర్ ల చేతులమీదుగాబహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు తొర్తి శ్రీనివాస్,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ నిధులను తగ్గిస్తూ పథకాన్ని రద్దు చేసే కుట్రను తక్షణం విరమించుకోవాలి

**● ఉపాధి కూలీలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి**

**● అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి సక్రు డిమాండ్**

**గార్ల, ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం పరిధిలో సత్యనారాయణపురం చిన్న కిష్టాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ అఖిల భారత రైతు కూలి సంఘం కమిటీల ఆధ్వర్యంలో ఈజీఎస్ పనులను పరిశీలన చేయడం జరిగింది. అనంతరం అఖిల భారత రైతు కూలి సంగం జిల్లా సహాయ కార్యదర్శి జీ సక్రు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ నిధులను తగ్గిస్తూ పథకాన్ని రద్దు చేసే కుట్ర చేస్తుందన్నారు. కూలీలకు కనీస వేతనం కింద 600 రూపాయలు పని ప్రదేశంలో తాగునీరు మెడికల్ కిట్ నీడ వసతి ఏర్పాటు చేయాలని సూచించారు ప్రతి గ్రూపుకు ఒక మేట్ ని ఏర్పాటు చేయాలని జాబ్ కార్డు లేని ప్రతి ఒక్కరికి తక్షణమే కార్డులు మంజూరు చేయాలని కనీస ఉపాధి హామీ రోజులను వంద నుండి 200 రోజులకి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు .వేసవిలో ఎండలను దృష్టిలో పెట్టుకొని కొలతలతో సంబంధం లేకుండా కనీసం 600 రూపాయలు చెల్లించాలని ప్రమాదవశాత్తు కూలీలకు ప్రమాదం సంభవిస్తే వారికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు పని ప్రదేశంలో మరణిస్తే మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారం,వారం క్రమం తప్పకుండా మాస్టర్ స్లిప్ లు అందించాలని రెండు వారాలకు ఒకసారి డబ్బులు పడేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దబెటి శారద ,బొమ్మ గంటి రాధా, మంకిడి భారతి, పాలెపు కళా వతి, పాలెపు నాగేశ్వరరావు, రామకృష్ణ, మల్లికాంబ,బోనగిరి హుస్సేన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఛైర్మన్ రవీందర్ రావు

- సన్న వడ్లకు ఎంఎస్‌పితో పాటు 500 బోనస్ ఇస్తున్న ప్రభుత్వం..
- దేశంలోనే మొదటిసారి సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే..






**హనుమకొండ, ఏప్రిల్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఐనవోలు మండల పరిధిలోని నందనం గ్రామం లోని నందనం రైతు సేవా సహకార సంఘం (F.S.C.S) వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు తో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుకి పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. నందనం %టంఎం% నుంచి కర్షకమిత్ర లోన్లు పొందిన వారికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. రైతులకు మద్దతు ధర అందించాలే గొప్ప సంకల్పంతో మహిళా సంఘాలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు రూ. 500బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, రూ. 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు.అయినప్పటికీ అయినప్పటికీ రైతులకు గిట్టుబాటు కావడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం మద్దతు ధర పెంచాలని, కనీసం రూ. 3000 వేల రూపాయలు ఉండే విధంగా పెంచాలని డిమాండ్ చేశారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీనివల్ల మన రైతుల వద్దనే సన్నాలు కోని మళ్ళీ మనకే సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందువలన రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ ఛైర్మన్ నరకుడు వెంకటయ్య, నందనం రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్స్, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 50వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- కాంగ్రెస్ మండల యువజన అధ్యక్షులు డాక్టర్ దడిగల శరత్ కుమార్, ఉపాధ్యక్షులు కోర్ని అనిల్
- కొండ యువసేన నాయకులు సిలువేరు అనిల్




**కురవి, ఏప్రిల్ 16 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** కురవి మండల కేంద్రంలో కురవి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆవిరె మోహన్ రావు 50 వ పుట్టినరోజు సందర్భంగా కొండా యువసేన యువజన నాయకులు సిలివేరు అనిల్, కురవి మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు డాక్టర్.దడిగల శరత్ కుమార్,ఉపాధ్యక్షులు కొర్ని అనిల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్త నుంచి ప్రస్తుత మండల ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగిన నాయకుడిగా అందరి నోట్లో ఒకరిగా ఎదుగుతూ ఉన్న అవిరె మోహనరావు తను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కరుడుగట్టిన కార్యకర్తగా ఎదిగి అందరి నోట్లో నాలుకగా ఎదుగుతున్న కార్యకర్తగా పేరు తెచ్చుకుంటున్నారు. తన 50 వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కొండా యువసేన యువజన నాయకులు సిలివేరు అనిల్, కురవి ఆలయ ధర్మకర్త చిన్నం గణేష్, బాదె వీరభద్రం, గ్రామ యూత్ నాయకులు కొత్త యాకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన గాంధీ కుటుంబంపై బిజెపి ప్రతీకార చర్యలకు పాల్పడుతుంది

- సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి కాంగ్రెస్ పై దాడులు కొనసాగుతున్నాయి
- డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసు లో చార్జ్ షీట్ లో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పేర్లు నమోదు చేసి బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నేడు జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఇన్కమ్ టాక్స్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గారితో పాటు ఇతర ముఖ్య నేతలు హాజరై బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ ఈ దేశం కోసం దేశ స్వాతంత్రం కోసం తమ ఆస్తులను ప్రాణాలను త్యాగం చేసిన గాంధీ కుటుంబం పై బీజేపీ ప్రతికార చర్యలకు పాల్పడుతోంది.బిజెపి కేంద్రంలో అధికారం చేపట్టిన నాటినుండి కాంగ్రెస్ పార్టీపై దాడులు కొనసాగుతున్నాయి, దేశవ్యాప్తంగా కార్యకర్తల, అభిమానుల విరాళాలతో నడిపించిన నేషనల్ హెరాల్డ్ పత్రికకు అక్రమ ఆస్తులను అంటగడుతూ కుట్ర పూరితంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలైన సోనియా రాహుల్ గాంధీ లపై కేసులు పెడుతున్నారుకాంగ్రెస్ పార్టీపై 2014 నుండి బిజెపి నేత సుబ్రమణ్య స్వామి ఫిర్యాదుల నుండి మొదలైన కుట్ర కుతంత్రాలు 11 సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి మా కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీపై బురద జల్లడానికి కుట్రలో భాగంగా పథకం ప్రకారం నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసు చార్జి షీట్ లో సోనియా రాహుల్ గాంధీలపై కేసు నమోదు చేశారు, గతంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా నరేంద్ర మోడీ అక్రమాలకు పాల్పడినారు. కాంగ్రెస్ నేతల మంచితనాన్ని అలుసులా తీసుకొని నేడు బిజెపి పార్టీ దుర్మార్గులు ఈ విధంగా ఉపయోగించుకోవడం కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రపంచమంతా జల్లెడ పట్టినా బిజెపిలో సోనియాగాంధీ రాహుల్ గాంధీ లాంటి నేతలు దొరకరు అలాంటి గొప్ప నేతలపై కక్షపూరిత రాజకీయాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరు, ఖబర్దార్ బిజెపి నాయకుల్లారా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తలుచు కుంటే రోడ్డుపై తిరగలేరు, ఇప్పటికైనా తప్పును సరిదిద్దుకొని సోనియా గాంధీ రాహుల్ గాంధీ లపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలి చార్జ్ షీట్ విషయంలో పున పరిశీలన చేసుకుని ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం సోనియా రాహుల్ గాంధీ గారికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మైన మేమంతా అండగా ఉంటాం. ఈ కేసు విషయంలో మా నేతలు సచ్ఛీలతను నిరూపించుకుంటారు, నీళ్లు అంటే ఏవో పాలు అంటే ఏవో ప్రజలందరికీ తెలుసు, బిజెపి నేతల నిజస్వరూపాన్ని ప్రజలు గమనిస్తున్నారు ఇప్పటికైనా బిజెపి తమ బుద్ధి మార్చుకోకపోతే మా నిరసనలను దేశవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించినారు. నాయకులు మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, వైద్యుల అంజన్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, బానోతు శ్రవణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, సమద్ నవాబ్, మల్యాల సుజిత్ కుమార్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్నా సింగ్, బొబ్బిలి విట్టర్, నిహాల్, వంగల విద్యాసాగర్, కర్ర రాజశేఖర్, అహ్మద్ అలీ, చర్ల పద్మ, ఎస్ఏ మోసిన్, కుర్ర పోచయ్య, దిండిగాల మధు, మాదాసు శ్రీనివాస్, మూల జైపాల్, మేకల నరసయ్య, సలీముద్దీన్, మేకల నరసయ్య, ఉమాపతి, పెద్ది గారి తిరుపతి, బొమ్మ రాతి సాయి కృష్ణ, కోదూరు రవీందర్ గౌడ్, ముక్కా భాస్కర్, కుంభాల రాజకుమార్, పెద్ద కుమార్, ఎలగందుల మల్లేశం, జూ పాక సుదర్శన్, ముస్తాక్, షబానా, నెల్లి నరేష్, దండి రవీందర్, కమరుద్దీన్, అబ్దుల్ బారి, సోహెల్, ఎర్ర శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, శ్యాంసుందర్ రెడ్డి, సోహెల్, లాయిక్, పొన్నం మధు, చోటు, మిరాజ్, హస్త పురం తిరుమల, ములకల కవిత, కొట్టకుల ప్రభాకర్, అనారాసు కుమార్, తంగేళ్ల కిరణ్, శ్రీగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

**చిట్యాల, ఏప్రిల్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం నైన్ పాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన , శ్రీ శే కంచర్ల పెద్ద మల్లయ్య గారు , శ్రీ శే నల్లబెల్లి మల్లక్క గార్ల కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతినీ తెలియ చేసిన భూపాల పల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి వారివెంట మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ మాజీ ఎంపిటిసి యాదండ్ల గట్టయ్య నాయకులు మండ గోపి వావిల్ల బాలరాజు శ్రీపతి రఘురాం తొట్ల రవి. md సందాన్ సావటి రవి చెలు పురి సాంబయ్య యూత్ అధ్యక్షులు గుండు నగేష్ తదితరులు ఉన్నారు



# "ఆపరేషన్ కగార్" వెంటనే ఎత్తివేయాలి

- ఆదివాసీలను అడవినుండి దూరం చేసే కుట్ర కేంద్రం మానుకోవాలి
- సుబ్లేడు, ఎం.వెంకటాయపాలెం లను మండలాలుగా ఏర్పాటుచేయాలి
- ప్రొఫెసర్ కోదండరాం ను క్యాబినెట్ లోకి తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు




**ఖమ్మం, ఏప్రిల్ 16 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** అడవి నుంచి ఆదివాసీలను దూరం చేసే కుట్ర జరుగుతోందని, కేవలం ఇద్దరు పారిశ్రామిక వేత్తలకోసం కేంద్రం వేలాది మంది ఆదివాసుల ప్రాణాలను హరిస్తోందని, సాంప్రదాయ ఆటలాడుతూ పాటలు పాడి, వేట చేసుకుని బ్రతికే అమాయక ఆదివాసులను 'ఆపరేషన్ కగార్' పేరుతో పక్షుల్లా కాల్చి చంపుతోందని తెలంగాణ జనసమితి పార్టీ నేతలు ఆరోపించారు.ఖమ్మం నగరంలోని ఖానాపురం నూర్ రెసిడెన్సీ లో బుధవారం జనసమితి పార్టీ నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ.. అడవిలో జీవించడం ఆదివాసుల హక్కు అని, అడవికి ఆదివాసులకు విడదీయరాని సంబంధం ఉందని దాన్ని ఎవరూ తుడిచి వేయలేరని కేంద్రంపై ఘాటుగా స్పందించారు. ఆకులు అలములు తింటూ వాగు వంకలతో, అడవి జంతువులతో సహజీవనం చేసి బ్రతికే అమాయక ఆదివాసి గిరిజనగూడెలను లూటీ చేపిస్తున్నారని ఇద్దరు పారిశ్రామికవేత్తల కోసం వేలాది మంది అమాయక గిరిజనులను పిట్టల కాల్చి చంపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చత్తీస్ గడ్, తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో రోజుకు పదుల సంఖ్యలో అమాయక ఆదివాసి గిరిజన లను మానవత్వం మరచి తినేఅన్నంలో విషం కలిపి, తర్వాత కాల్చి చంపి వేస్తున్నారని ఆరోపించారు. అడవి నుంచి ఆదివాసి గిరిజనులను దూరం చేసి అక్కడున్న అటవీ సంపద, ఖనిజ సంపదను దోచుకొని ఆదాని, అంబానీలకు కట్టబెట్టడం కోసం ఇంతటి ఘాతుకానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఆపరేషన్ కగారును నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి జేఏసీ ఛైర్మన్ గా ఉండి అసాధ్యమైనటువంటి దాన్ని సుసాధ్యం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పెట్టిన ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం సార్ ను రాష్ట్ర క్యాబినెట్ లోకి తీసుకొని విద్యాశాఖ కేటాయించాలని, తెలంగాణ ఉద్యమంలో సర్వం కోల్పోయి అక్రమ కేసుల పాలైనటువంటి ఉద్యమకారులకు జార? ండ్ రాష్ట్రంలో ఇచ్చినట్టుగానే ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో సుబ్లేడ్, ఎం.వెంకటాయపాలెం లను మండలాలుగా ప్రకటించి సుబ్లేడు మండలానికి నిజాం చేతిలో హత్య గావింపబడ్డ దివంగత జర్నలిస్ట్ సోయాబుల్లాఖాన్ పేరు పెట్టాలని, వారు డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఎస్కే సర్దార్, బెల్లంకొండ నాగేశ్వరరావు, మెహబూబ్ పాషా పాల్గొన్నారు.

# ఎములాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రాంతాల అభివృద్ధికి...ప్రత్యేక సాయం అందించండి...











**● సిరిసిల్ల లేదా సిద్దిపేట జిల్లాలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేయండి ● కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, గజేంద్రసింగ్ షెకావత్‌కు బండి సంజయ్ వినతి ● సానుకూలంగా స్పందించిన మంత్రులు ● తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,ఏప్రిల్16(పీసీడబ్ల్యూ న్యూస్):** ఎములాడ, కొండగట్టు, ఇల్లందకుంట ప్రాంతాలను ఆధ్యాత్మిక విశ్రాంతి కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక సాయం అందించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కోరారు. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సహాయ (SASCI) పథకం కింద నిధులను మంజూరు చేయాలని విజప్తి చేశారు. అట్లాగే సిరిసిల్ల లేదా సిద్ధిపేట జిల్లాలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈరోజు సాయంత్రం బండి సంజయ్ కుమార్ న్యూఢిల్లీలో రాజ్ నాథ్ సింగ్, గజేంద్రసింగ్ షెకావత్ లను వేర్వేరుగా కలిసి ఈ మేరకు వినతి పత్రాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో పర్యాటకాన్ని అత్యవసరంగటా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సహాయ (SASCI) పథకం కింద ఆయా ప్రాంతాలకు నిధులను మంజూరు చేయాలని విజప్తి చేశారు. బండి సంజయ్ విజప్తిపట్ల గజేంద్రసింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాజ్ నాథ్ సింగ్ ను కలిసిన సందర్భంగా సైనిక్ స్కూల్ ఏర్పాటుపై వినతి పత్రం అందించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల పట్టణం లేదా సిద్ధిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలో సైనిక్ పాఠశాల లేని విషయాన్ని గుర్తు చేశారు. స్థానిక యువత భారత సాయుధ దళాల్లో చేరాలన్న ఆసక్తి గణనీయంగా పెరిగినప్పటికీ, ఈ జిల్లాల్లో సైనిక విద్యకు అవసరమైన అవకాశాలు లేవని చెప్పారు."సైనిక్ పాఠశాలలు శిష్టాచారంతో, ప్రేరణతో, సేవాభావంతో కూడిన యువతను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సైనిక్ స్కూల్లో చేరిన విద్యార్థులు భవిష్యత్తులో భారత సాయుధ దళాల్లో చేరి గౌరవంగా దేశానికి సేవ చేస్తారు. సిరిసిల్ల లేదా హుస్నాబాద్‌లో ఇలాంటి పాఠశాల ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య, నాయకత్వ శిక్షణ అందే అవకాశం కలుగుతుంది. దీంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో దేశ జాతీయ ఏకతా, దేశభక్తి భావనను పెంపొందించే అవకాశాలున్నాయి"అని పేర్కొన్నారు. కేంద్రం సైనిక స్కూల్ ను మంజూరు చేస్తే భూమి, మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బండి సంజయ్ వినతిపట్ల సానుకూలంగా స్పందించిన రాజ్ నాథ్ సింగ్ సిరిసిల్ల లేదా హుస్నాబాద్ పట్టణంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు అవకాశాలపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## మహిళలకు ఆర్థిక చేయూత

**- ఒక్క ఒక్క మహిళను కోటీశ్వర్లు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం**



**ఖానాపూర్, ఏప్రిల్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** మహిళా సంఘాలు తీసుకున్న రుణాలకు గాను చెల్లించిన వడ్డీని ప్రభుత్వము నుండి మొదటి విడతగా డిసెంబర్ 2023 నుండి మార్చి 2024 వరకు 699 సంఘాలకు 7299343 రూపాయలు,,మరియు రెండవ విడతలో ఏప్రిల్ 2024 నుండి డిసెంబర్ 2024 వరకు, 767 సంఘాలకు 18704524 రూపాయలు వడ్డీ ని ప్రభుత్వం మంజూరి చేయడం జరిగింది. మొత్తం 26003867 రూపాయలు మంజూరి చేయడం జరిగింది.మరియు మండల సమాఖ్య కు ఒక బస్ కొనుగోలు చేయుటకు 30 లక్షల రూపాయలు గ్రాంట్ గా ఇవ్వడం జరిగింది. తద్వారా మహిళలకు ఆర్థిక చేయూతను ప్రభుత్వము ఇస్తున్నది. ప్రభుత్వము మహిళా సంఘాలకు ఈ మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు గాను మరియు సంఘాలకు,సభ్యులకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నందుకు గాను ఖానాపూర్ చైతన్య మండల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులు అందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పోలోజు కవిత, కోశాధికారి పరిటాల కృష్ణకుమారి, కందిక సుధాకర్ ఏపీఎం, నూర్ ఉన్నిసా బేగం సిసి, కరుణా సిసి, ఖానాపూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ సుప్రజ, నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ శాఖమూరి హరిబాబు , మాజీ జడ్పీటీసీ జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలిరండి

**● వాల్ పోస్టర్ ఆవిష్కరించిన బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్**





**నర్సంపేట,ఏప్రిల్ 16(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రజతోత్సవ సభ సన్నాహక సమావేశాన్ని నిర్వహించి వాల్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, మునిగాల వెంకట్ రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కి ప్రణాళిక ప్రకారం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అత్యధికంగా నిధులు తీసుక రావడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి చరిత్రలో నిలిచి పోయే విధంగా మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, జిల్లా ఆసుపత్రి, సెంట్రల్ లైటింగ్, సంక్షేమ గురుకులాలు, కళాశాలలు, పాకాల ఆడిటోరేయం, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేస్తుందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ప్రజలకు గులాబీ సైనికులుగా మనం అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు.పట్టణ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల ఎంపికలో తప్పనిసరిగా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలి

**● హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి**





**హనుమకొండ, ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల ఎంపికలో తప్పనిసరిగా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో చేయూత పింఛన్లు, రాజీవ్ యువ వికాసం, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు ఎంపీడీవోలు, ఎంపీవోలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదన కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ కూడా తాగునీటి సరఫరా లో ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల చేతిపంపుల మరమ్మతులను చేయించాలని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన వారి ఎంపికను ఇందిరమ్మ కమిటీతో కలిసి అధికారులు చేయాలన్నారు. మే నెల 2వ తేదీన ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రదర్శించాలన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేశం మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాలకు, ఆవాసాలకు తాగునీటి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అధికారులు అడిగిన పలు సందేహాలకు జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్ వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు ఎంపీడీవోలు ఎంపివోలు పాల్గొన్నారు.

## దళారులపై ఆధారపడితే రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది

**- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు**

**- మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మెర వేణి తిరుమల తిరుపతి ముదిరాజ్**



**రామడుగు,ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని గోపాల్రావుపేట్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశానికి ఛైర్మన్ బొమ్మరవేని తిరుమల తిరుపతిఅధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. "ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందని దళారులపై ఆధారపడితే రైతులు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఎవరైనా దళారులు రైతులను మోసం చేయాలని చూసినట్లయితే, సమాచారం అందిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటాం," అని స్పష్టం చేశారు.అలాగే, వడ్ల కొనుగోలు సెంటర్ల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వేసవికాలం తీవ్రతను దృష్టిలో పెట్టుకొని, ప్రతి కొనుగోలు కేంద్రంలో నీడ, తాగునీరు, కరెంట్ వంటి మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని సూచించారు.ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్ పిండి సత్యం రెడ్డి, సెక్రెటరీ శ్రవణ్, కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ఆత్మీయ మిత్రునికి జన్మదిన శుభాకాంక్షలు

**● టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్**

**కురవి ఏప్రిల్ 16(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండల కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి అవిరె మోహన్ రావు–శోభ దంపతులను శాలువాతో సత్కరించి.మోహన్ రావు కు 50వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, అవిరె దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ నాయకులు రిషిక వంశీకి నివాళులర్పించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

**హనుమకొండ, ఏప్రిల్ 16(పీసీడబ్ల్యూ న్యూస్):** ఐనవోలు మండల పరిధిలోని వనమాల కనపర్తి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు రిషిక వంశీ అనారోగ్యంతో మృతి చెందగా.., ఈ విషయం తెలుసుకొని బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి వంశి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మనుపాటి రాజు, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి సుధీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి,గ్యాదరీ భాస్కర్, మెరుగు శ్రీనివాస్ గౌడ్, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మంథని:ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలో బుధవారం రోజున పల్లె వెలుగు గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ అంజని,డిప్యూటీ తహసిల్దార్ సిరిపురం గిరీ,ఏఈఓ మురళి మంథని డివిజన్ ఎస్సిసెల్ అధ్యక్షులు మంథని సత్యం,మహిళా సంఘం వీఓ గుడిమల్ల వసంత,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు..



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలి

- భీమదేవరపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ, అనంతరం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





**హనుమకొండ, ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని, సంచార చేపల విక్రయ, ఫిష్ ఫ్రై వాహనాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకుముందుగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు ఇంటి నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పథకానికి రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఇలా ఎవరి ప్రమేయం లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపికను అధికారులు చేపట్టాలని పేర్కొన్నారు. అర్హుల ఎంపిక పారదర్శకంగా ఉందని ప్రజలు ప్రశంసించేలా ఉండాలన్నారు. గ్రామాలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరులో అర్హుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా జరగాలన్నారు. అనర్హులను ఎంపిక చేసి ఇబ్బందులు తెచ్చుకోవద్దన్నారు. గతేడాది సన్న ధాన్యం కొనుగోలు చేసామని, అందుకు సంబంధించి రైతులకు బోనస్ డబ్బులను కూడా చెల్లించడం జరిగిందన్నారు. అదేవిధంగా సన్న వడ్లకు బోనస్ ను అందిస్తామన్నారు. సన్న రకం ధాన్యం రైతులు బయట విక్రయించకుండా ఐకెపి కేంద్రాలలో విక్రయించాలన్నారు. ఉగాది పర్వదినం నుండి రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించమన్నారు. గ్రామాలలో నూటికి నూరు శాతం లబ్ధిదారులు సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. సన్న బియ్యం పంపిణీ తో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని పేర్కొన్నారు. దేశంలోని మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం మొట్టమొదటిసారి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రేషన్ బియ్యం ఇచ్చినామంటే ఇచ్చిన విధంగా కాకుండా లబ్ధిదారులు తినే సన్న బియ్యాన్ని ప్రభుత్వం పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఒకరోజు తప్పనిసరిగా సన్న బియ్యం అందుకున్న లబ్ధిదారు ఇంటిలో తాను, కలెక్టర్, అధికారులతో కలిసి భోజనం చేస్తామని అన్నారు. ధనవంతులు మాత్రమే తినే సన్న బియ్యం రాష్ట్రంలోని పేద ప్రజలందరూ తినే విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు. 2023 డిసెంబర్ 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రిగా తాను మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. 200 యూనిట్ల వినియోగం వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అదేవిధంగా సన్న ధాన్యానికి రూ. 500 రూపాయల బోనస్ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. 2 లక్షల రూపాయల రుణమున్న రైతులకు రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఇప్పటికే మొదలైందని, మొదటి దశలో కట్టుకుంటున్న లబ్ధిదారులకు బేస్మెంట్ వరకు చెల్లించాల్సిన లక్ష రూపాయలను పేమెంట్ చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. నియోజకవర్గానికి మొదటి దశ 3500 ఇండ్లు మంజూరయ్యాయని, ఏ గ్రామానికి ఎన్ని అనేది జనాభాపరంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం లేదని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు గ్రామంలో ఎవరికి ఇవ్వాలనేది కమిటీ నిర్ణయించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో ఈనెల 28వ తేదీన భూభారతి చట్టం గురించి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రెవెన్యూ సదస్సును నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో రైతులకు ధరణి ద్వారా కలిగిన ఇబ్బందుల దృష్ట్యా రైతులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దాని స్థానంలో భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. కొత్త నియామకాలు రాబోతున్నాయని అన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులను ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుందన్నారు. అదేవిధంగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేస్తున్నామని, సోలార్ పవర్ ప్లాంట్లు, వడ్డీ లేని రుణాలను ఇస్తున్నామని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్, ఆర్డీవోలకు సూచించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతం సస్యశ్యామలం కోసం రైతులు సహకరించాలని కోరారు. భూములు ఇచ్చే రైతులకు మంచి పరిహారం అందించాలని అధికారులకు సూచించారు. దేవాదుల కుడి కాలువ ద్వారా నీళ్లను అందిస్తామన్నారు . ఎల్కతుర్తి జంక్షన్ మాదిరిగానే ముల్కనూర్ అంబేద్కర్ జంక్షన్ ను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. వంగరలో కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ సహకారంతో నవోదయ పాఠశాలను నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే దృష్టికి తీసుకురావాలన్నారు. అంతకుముందు భీమదేవరపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ ప్రారంభించారు. అదేవిధంగా 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి అందజేశారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద 60 శాతం రాయితీతో మొబైల్ ఫిష్ అవుట్ లెట్ వాహనాన్ని ప్రారంభించామని అన్నారు. జిల్లాలో తొలి యూనిట్ ను ఇక్కడే ప్రారంభించామని పేర్కొన్నారు. ఈ యూనిట్ విజయవంతంగా కొనసాగినట్లయితే జిల్లాలో మరికొన్ని ప్రారంభించుకోవడానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 50% పైగా ఐకెపి కొనుగోలు కేంద్రాలు ఉండాలన్నారు. పాక్స్, ఇతర సొసైటీల కంటే మహిళా సంఘాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 151 ధాన్యం కేంద్రాలు వాటిల్లో 70 పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు మహిళా సంఘాల సొసైటీల ద్వారా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో 70 కేంద్రాలలో దాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని, వీటిలో 30 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు అవుతుందన్నారు. మిగతా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం అందిస్తున్న రూ.500 బోనస్ను అందజేస్తామన్నారు. ఈ దఫా కూడా సన్న ధాన్యానికి బోనస్ ను ప్రభుత్వం ద్వారా అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ముందుగా ఎంపిక చేసిన పైలట్ గ్రామాలలో రెండు వారాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేస్తామన్నారు. రెండు వారాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారుల చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఎస్ఓ కొమరయ్య, డి.ఎం. సివిల్ సప్లైస్ మహేందర్ ఇతర శాఖల అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.






## బండి కనిపిస్తే మాయం

- జిల్లాలో భారీగా కార్, బైక్‌ల దొంగతనాలు
- పనిచేయని సీసీ కెమెరాలు
- పోలీసులకు సవాల్‌గా మారుతున్న బైక్ తస్కరులు

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** జిలాల్లో పనులపై బయటకు వచ్చిన వినియోగదారులు బైక్,కార్, ఆటోలు రోడ్డు పక్కన పార్కు చేసి వాహనాలకు తాళం వేసి తిరిగొచ్చేలోపు వాహనాలు చోరీలకు గురవుతున్నాయి. మార్కెట్లో బైక్‌ల ఖరీదు రూ.లక్ష నుంచి ఉండడంతో నిందితులు బైక్‌ల చోరీలకు పాల్పడుతున్నారు. కరీంనగర్ పట్టణంలో, కొత్తపల్లి, తీగలగుట్టపల్లి తదితర మున్సిపాలిటీల పరిధిలో వాహనాల చోరీలు అధికంగా జరుగుతున్నాయి. ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో పని చేయకపోవడంతో వాహనాల చోరీలకు అడ్డూ అదుపులేకుండా పోయిందని బాధితులు ఆందోళన చెందుతున్నారు. కరీంనగర్ జిల్లాలో అధిక సంఖ్యలో బైక్, కార్, ఆటోలు చోరీలు పెరిగిపోతుండడంతో వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క పోలీసులకు తీవ్ర పని ఒత్తిడి ఉండడం, సిబ్బంది కొరతతో చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం సంక్లిష్టంగా మారింది. పోలీస్‌స్టేషన్లలో అందుబాటులో ఉన్న సిబ్బందితోనే విధులు నిర్వహించాల్సి రావడంతో చోరీలపై పూర్తిస్థాయిలో పర్యవేక్షించ లేకపోతున్నారు. దీంతో వాహనాల దొంగతనాలు పెరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల చోరీలకు పాల్పడుతున్న నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిపిని వాహనదారులు కోరుతున్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

- సీఎం సహాయ నిధి 42,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే



**జోగులాంబ ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని గొర్లఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన జయలక్ష్మి లక్ష్మిరెడ్డి కు చికిత్స నిమిత్తం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా సీఎం సహాయం నిధి క్రింద 42,000 వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.సింగిల్ విండో డైరెక్టర్ తిమ్మప్ప, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ జడ్ పి కో ఆప్షన్ మెంబెర్ ఇమామ్ సాబ్, అహ్మద్, నారాయణ, నర్సింహులు, సిద్దప్ప నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 12 క్వి.75 కేజీల నకిలీ సీడ్ విత్తనాలు స్వాధీనం...

**గద్వాల:ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ కుర్తిరావల్ చెరువు గ్రామ శివారులో వ్యవసాయ పొలంలో సబ్ ఆర్గనైజర్ కు చెందిన సీడ్ విత్తనాలు 12 క్వింటాల 75 కేజీల వ్యవసాయ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్వాధీనం, సుమారు 3 లక్షలకు పైగా విలువ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## గులాబీ దండుగా కదులుదాం....

- రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం: • బిఆర్ఎస్ మండల నాయకులు



**ఖానాపూర్, ఏప్రిల్ 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ నిర్వహించబోయే రజతోత్సవ సభతో అధికార పార్టీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రతి నాయకుడు, కార్యకర్త, తెలంగాణ అభిమానులు స్వచ్ఛందంగా తరలి రావాలి.పార్టీ ఉజ్వల భవిష్యత్తు మళ్లీ అధికారం బిఆర్ఎస్ పార్టీదే పార్టీ రజతోత్సవ సభ కోసం 2000 రూపాయలు విరాళం అందించిన ఖానాపురం మాజీ ఎంపీటీసీ బోడ పూలు నాయక్ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఖానాపురం మండల కేంద్రంలో రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని నిర్వహించి, స్థానిక పార్టీ నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించిన మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.బిఆర్ఎస్ పార్టీ అందించిన సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేస్తుందని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీని కూల్చడానికి ఆ పార్టీ ఎమ్మెల్యేలే కుతంత్రాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ప్రజలకు గులాబీ సైనికులుగా మనం అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఖానాపురం మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి మండల కేంద్రంలో గులాబీ జెండా ఎగరవేయాలని అన్నారు.మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ నిర్వహించే రజతోత్సవ సభ కోసం స్థానిక మాజీ ఎంపీటీసీ బోడ పూలు నాయక్ 2000 రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అజహర్ సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ పార్టీ నాయకులు వేజల్ల కిషన్ రావు, తరాల శ్రీనివాస్, మర్రి రామస్వామి, రాగం సత్యం, కుందనపల్లి సుధాకర్, కామని ప్రకాష్, తూనం నాగరాజు, రెడ్డి నాగార్జున రెడ్డి, బోడ పూలు నాయక్, బొప్పిడి పూర్ణచంద్రరావు, వేములపల్లి కృష్ణారావు, ఉప్పు రాజు, తరాల నరేష్, గంగాపురం రాజు, యాకయ్య, వల్లెపు శ్రీనివాస్, చెన్నూరు సత్యం, మహమ్మద్ గులాం మహమ్మద్, గొల్లపూడి శివప్రసాద్, నజీర్, మర్రి రామస్వామి, రాగం సత్యం, వడ్డె రాజశేఖర్, దుర్సోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మంత్రులను కలిసిన ఇల్లందు ఎమ్మెల్యే..



**బయ్యారం, ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇల్లందు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పథకాలకు, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో బయ్యారం మండలం కాంగ్రెస్ నేతలు కలిసి విన్నవించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ సీతారామ, గార్ల రాంపురం బ్రిడ్జి నిర్మాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఏజెన్సీ మండలాలలో గిరిజనేతర రైతు భూముల విషయంలో, పాత్రికేయులకు ఇవ్వాల్సిన ఇండ్ల నిర్మాణం తదితర అంశాలపై ఆయా శాఖల మంత్రులకు విన్నవించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని, వరదల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం విషయంలో త్వరగా రైతుకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అకాల వర్షాలు, వడగండ్ల వాన, గాలి దుమారానికి యాసంగి పండించిన రైతులకు అపార నష్టం కలిగిందని నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని, వివిధ సమస్యలపై సంబంధిత మంత్రులకు విన్నవించారు. పలు సమస్యలపై స్పందించి సమస్యల పరిష్కారానికి ఆయా శాఖల మంత్రులు తక్షణ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందుంటుందని, రైతన్ననికి కావలసిన నీటి లభ్యత, తదితర సమస్యలపై త్వరలో కార్యాచరణ ఉంటుందని, పాత్రికేయుల గురించి అతి త్వరలో కార్యచరణ తీసుకుంటామని సంబంధిత శాఖ మంత్రులు ఎమ్మెల్యే కు తెలిపారు. బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, ఇల్లందు నియోజకవర్గ యువజనం విభాగం అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్,ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి,ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆకస్మికంగా సందర్శించి ,తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బంది రిజిస్టర్ తనిఖీ చేశారుఆస్పత్రిలో అన్ని వార్డులు తిరుగుతూ చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు ఈ సందర్భంగా డాక్టర్లతో మాట్లాడుతూ రోగుల ఆరోగ్య పరిస్థితిలపై ఆరా తీశారు ఆస్పత్రిలో అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా డాక్టర్లు ,సిబ్బంది చూసుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలను అందించాలన్నారు.ఆసుపత్రి లో ఉచిత త్రాగునీరు సమస్యను త్వరగా పరిష్కరించాలని మేనేజ్మెంట్ కి సూచించారు ఎప్పటికప్పుడు రోగుల ను పరిశీలిస్తూ ఉండాలని అలసత్వం వహించకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.వనపర్తి మండలం ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్, వనపర్తి జిల్లా ఎఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు పాల్గొన్నారు.

## ఆత్మకూరు సాయిబాబా మందిర రజతోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్



**వనపర్తి,ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం 2000 సంవత్సరంలో ప్రారంభమైనప్పటి నుండి ఆత్మకూరు సాయిబాబా మందిరం కి విధిగా హాజరై అక్కడ కమిటీ మెంబర్ గా వ్యవహరించిన సతీష్ యాదవ్ అక్కడి కమిటీ ఆహ్వానం మేరకు బుధవారం ఆత్మకూరు వెళ్లి రజతోత్సవ వేడుకల్లో పాల్గొ ని ప్రజలు అందరూ బాగుండాలని సాయిబాబా ను ప్రార్థిస్తూ ఆ మందిరం చైర్మన్ అయిన , బాలల శిశు సంక్షేమ శాఖ చైర్మన్,సీతా దయాకర్ రెడ్డిని కలిసి సన్మానించిన సతీష్ యాదవ్.

## వడగండ్ల వాన బోరున విలపిస్తున్న కౌలు రైతు



**జైపూర్,16(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పౌనూర్ గ్రామపంచాయతకీ చెందిన ఇల్లెందుల శ్రీధర్ గౌడ్ కౌలు రైతు 12 ఎకురాల భూమిని కౌలు తీసుకోని అందులో సన్నరకం వరి వేసినాడు. అకాల వర్షంతో కౌలు రైతుకు నష్టం జరిగిందని ఆందోళన చెందుతున్నాడు. పంట చేతి కచ్చే సమయంలో వడగండ్ల వానతో వరిపైరు మొత్తం నేలమట్టం అయింది. కనీసం పెట్టిన పెట్టుబడి రాదేమోనని రైతన్న ఆవేదన చెందుతున్నాడు. ప్రభుత్వం సన్న రకం వరి ప్రోత్సహించడంతో రైతు మొత్తం పొలంలో సన్న రకం వరి వేసి నాడు. వరి మొత్తం సన్నారకం కావడంతో వరి పంట మొత్తం నేలమట్టం అయినది. ఈ ప్రభుత్వం ఈ కౌలు రైతును ఏమైనా సహాయం వస్తుందో లేదో అని ఆశగా ఎదురు చూస్తున్నాడు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారు ఆర్థిక సాయం

**రేగొండ,ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామంలోని బండి అశోక్ గౌడ్ ఇల్లు రెండు రోజుల క్రితం కరెంటు షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు మొత్తం కాలిపోవడం వలన ఈ విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి అవసర అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# విద్యార్థుల దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే

- 100 మంది ఉన్న విద్యార్థుల ప్రతి పాఠశాలలో మినరల్ ఏర్పాటు చేస్తాం

**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 16(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని చర్లపాలెం గ్రామపంచాయతీలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు ప్రారంభించారు.తొర్రురు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారి సహకారంతో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీరు అందించడంలో కీలక పాత్ర వహించారు.అనంతరం వారు పాఠశాలలో ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మహిళల విద్యా హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తిత్వాన్ని గల సావిత్రి భాయికి ఈ నివాళి ఓ స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని, తాగునీటి లోపం లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఒక గొప్ప ముందడుగు. పరిశుభ్రమైన నీటి వినియోగం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉండగలుగుతారు. పాఠశాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఈ విధమైన సహకారం అందిస్తున్న కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు.ఈ విధమైన సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో





నిర్వహించేలా కృషి చేస్తాం అని పేర్కొన్నారు.నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి మంచి నీరు, శుభ్రమైన వాతావరణం ఎంత ముఖ్యమో అందరికి తెలిసిందే. ఈ ప్లాంట్ ద్వారా విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణ కలుగుతుంది. పాఠశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు మనందరం సహకరించాలి. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకోవడం ఎంతో గర్వకారణం. ఆమె చూపిన మార్గం యువతకు దిక్సూచి అవుతుంది.. పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల భవనం పూర్తిగా పాత భవనంలో కనిపిస్తుందని భవనానికి రంగులు వేసే విధంగా కొంత బడ్జెట్ను కేటాయించాలని అలాగే మరుగుదొడ్లు కూడా పూర్తిగా ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వచ్చే బడ్జెట్లో నిధులు కేటాయిస్తామని అన్నారు. ఈ విషయంపై పాఠశాల



ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, గ్రామపార్టీ నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు ,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమిషన్ల ప్రభుత్వమా? అప్లికేషన్ల ప్రభుత్వమా? రేవంత్ రెడ్డి పాలనపై గాంధీ చూపిన అహింసా మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం

- మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణన్న విమర్శలు

**భూపాలపల్లి టౌన్ , ఏప్రిల్ 16 (పిసిడబ్ల్యు న్యూస్):** ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కమిషన్ల ప్రభుత్వమా? లేక అప్లికేషన్ల ప్రభుత్వమా? అని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో ప్రజలు రామరాజ్యాన్ని చూస్తే, రేవంత్ రెడ్డి. పాలనలో తిట్ల నియంత పాలన చూస్తున్నారని ఆయన ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలని వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 12, 13 వార్డులు కాశీం పల్లి, 1, 2 వార్డులు సెగ్గంపల్లి, గడ్డిగానిపల్లి, ఆకుదారి వాడ, పకీర్గడ్డలో జరిగిన సమావేశంలో ఆయన ఈ



వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా గండ్ర రమణన్న మాట్లాడుతూ, “ఈ ప్రభుత్వం జాకీ పెట్టి లేపిన లేచే పరిస్థితి లేదు. ప్రతి ఒక్కరూ రేవంత్ రెడ్డి పోవాలి, కెసిఆర్ రావాలని కోరుకుంటున్నారు. కెసిఆర్ తన మన బేధం లేకుండా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందించారు. త్వరలో నే పార్టీ సంస్థాగత ఎన్నికలుంటాయి. రానున్న స్థానిక ఎన్నికల్లో సెలక్ట్ అండ్ ఎలక్ట్ ఛాయిస్ మీదే. గాంధీ చూపిన అహింసా మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం” అని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని, అందుకు ప్రతి కార్యకర్త కార్యోన్ముఖుడై జన సమీకరణ చేయాలని ఆయన కోరారు.

# ఒడిశాలో సింగరేణి గని ఏర్పాటు.. యావత్తు తెలంగాణకే గర్వకారణం



- 13 దశాబ్దాల సింగరేణి చరిత్రలో నైనీ గని ప్రారంభం ఒక సువర్ణాధ్యాయం..
- ఒడిశాలో నైనీ గనిని వర్చువల్‌గా ప్రారంభించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామంత్రి భట్టి విక్రమార్క మల్లు

**గోదావరిఖని,16(పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి సంస్థ తన 136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించుకోవడం ఒక సువర్ణ అధ్యాయమని, ఒడిశా రాష్ట్రంలో నైనీ గని ప్రారంభంతో సింగరేణి తన విశ్వవ్యాప్త విస్తరణకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బుధవారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ నుంచి ఆయన ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్ ను వర్చువల్ గా ప్రారంభించి సింగరేణియులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఒడిశాలో గని ప్రారంభించడం సింగరేణి సంస్థ కే కాకుండా యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ఆనందకరమైన సందర్భం అన్నారు. ఈ బొగ్గు బ్లాక్ ను సింగరేణి కి కేటాయించి తొమ్మిది



ఏళ్ళు అయినప్పటికీ వివిధ రకాల అనుమతులు అందడంలో జాప్యం వల్ల ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ప్రభుత్వం చూపిన ప్రత్యేక చొరవతో ఏడాదిలోనే దీనిని ప్రారంభించుకోవడం ప్రజా ప్రభుత్వానికి సింగరేణి అభివృద్ధిపై ఉన్న నిబద్ధతను తెలియజేస్తుం దన్నారు. నేడు ఒడిశాలో ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకు సింగరేణి విస్తరణలో తొలి అడుగు గా ఆయన అభివర్ణించారు. ఇక నుండి ఇతర రాష్ట్రాలకు ఇతర దేశాలకు కూడా సింగరేణి విస్తరిస్తుం దన్నారు. త్వరలో సింగరేణి గ్లోబల్ కంపెనీగా రూపుదిద్దుకో నుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నైనీ గని ప్రారంభానికి సహకరించిన కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డికి, ఒడిశా ప్రాంతానికి చెందిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీకి, స్థానిక ఎమ్మెల్యే అగస్తీ బెహరా, ఇతర ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.**అంగూల్ అభివృద్ధికి పూర్తి కృషి...** గత ఏడాది జులైలో తన ఒడిశా పర్యటన సందర్భంగా అంగూల్ ప్రాంత అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతీ హామీని త్వరలోనే సింగరేణి సంస్థ అమలు జరుపుతుందని, ఆ ప్రాంత సర్వతో ముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని భట్టి పేర్కొన్నారు. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అని, కేవలం వాణిజ్యం కోసం పనిచేసే కంపెనీ కాదని, సామాజిక స్పృహతో ఇక్కడ కార్యక్రమాలు చేపడతామని భరోసా ఇచ్చారు. అంగూల్ ప్రాంత ప్రజల ఉపాధి అవకాశాలు మరింతగా మెరుగు పరచడం కోసం 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని కూడా నైనీ కి సమీపంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించిన స్థల సేకరణకు ఒడిశా ప్రభుత్వం సహకరిం చాల్సిందిగా కోరారు. ఇతర రాష్ట్రంలో తొలిసారిగా బొగ్గు తవ్వకం ప్రారంభించిన సింగరేణి, ఈ గనిని ఆదర్శప్రాయంగా నిర్వహిం చాలని కోరారు. తెలంగాణ ప్రజలందరి తరఫున, రాష్ట్ర ముఖ్యమ



ంత్రి ఎ.రేవంత్ రెడ్డి తరపున ఒడిశా రాష్ట్ర యావత్ ప్రజానీకానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఒడిశాలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఒక చరిత్రాత్మక సందర్భమని, ఇది సింగరేణి అభివృద్ధికి ఎంతగానో దోహ దపడుతుందని పేర్కొ న్నారు. నైనీ బొగ్గు గని వద్ద జరిగిన ప్రారంభోత్సవ కార్యక్ర మంలో స్థానిక ఎమ్మెల్యే అగస్తి బెహరా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ తమ ప్రాంతంలో సింగరేణి బొగ్గు గని ప్రారంభించడం ఎంతో ఆనం దంగా ఉందని, ఈ గనికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అంగూల్ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్రంలో బొగ్గు గని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కి, సింగరేణి సీఎండీకి తన శుభాకాంక్షలు తెలియ జేశారు. నైనీ నుంచి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు చూపిన ప్రత్యేక చొరవ, సహకారం వలన నైనీ బొగ్గు బ్లాక్ ను ఈ రోజు ప్రారంభించుకో గలిగామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గ నిర్దేశంలో థర్మల్ పవర్ ప్లాంట్ ను కూడా ప్రారంభిస్తామని, మరిన్ని అభివృద్ధి, విస్తరణ కార్యక్రమాల ను విజయవంతంగా చేపడతామన్నారు.ప్రజా భవన్ నుంచి ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, ఓఎస్డీ సురేందర్ రెడ్డి, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్డి.ఎం.సుభానీ పాల్గొనగా.. నైనీ నుంచిసంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, నైనీ జీఎం టి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.